# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

సంపుటి: 3 | సంచిక: 49 | పేజీలు: 5 | వెల: రూ.4/- | శనివారం 11 అక్టోబర్ 2025 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి


## పిల్లల్ని దీపావళి పండగ చేసుకోనివ్వండి

న్యూఢిల్లీ, అక్టోబర్ 10 (నమస్తే ఉదయం)



దిల్లీలో కాలుష్యం కోరలు చాస్తున్న నేపథ్యంలో బాణసంచాను నిషేధిస్తు న్నట్లు అత్యున్నత న్యాయస్థానం ఏప్రిల్ 3న తీర్పును వెలువరిం చింది. అయితే ఈ విషయంపై పలు రాష్ట్రాలు సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించాయి. దీపావళి రోజున రాత్రి 8 నుంచి 10 వరకు రెండు గంటలపాటు పర్యావరణహితమైన బాణసంచా కాల్చడానికి అనుమతివ్వాలని రాష్ట్రాలు సుప్రీంకోర్టును కోరాయి. దీపావళి రోజు బాణసంచా కాల్చడానికి పిల్లలు ఎంతగానో ఎదురుచూస్తారని, పర్యావరణహితమైన బాణసంచాతో వారిని పండగ చేసుకోవడానికి అనుమతించాలని అభ్యర్థించాయి.

# సంక్షేమ హాస్టళ్లలో సమస్యలకు తక్షణం చెక్



### రూ. 60 కోట్ల ఎమర్జెన్సీ ఫండ్స్ విడుదల.. సిఎం రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం

హైదరాబాద్, అక్టోబర్ 10 (నమస్తే ఉదయం)

సంక్షేమ హాస్టళ్లలో తరచూ వస్తున్న సమస్యలకు తక్షణం చెక్ పెట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే రెసిడెన్షియల్ స్కూళ్లు, కాలేజీల్లో తరచూ ఏదో ఒక సమస్య ఉత్పన్నమవుతుంది. ఈ నేపథ్యంలో వాటికి చెక్ పెట్టేందుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం కీలక నిర్ణయం తీసుకున్నారు. అందులో భాగంగా ప్రభుత్వ వెల్ఫేర్ సొసైటీ స్థాయి హాస్టల్స్‌లోని సమస్యలను పరిష్కరించేందుకుగాను రూ. 60 కోట్ల ఎమర్జెన్సీ ఫండ్స్‌ను ఆయన విడుదల చేశారు. ఒక్కో ఎస్సీ, బీసీ సొసైటీకి రూ. 20 కోట్లు.. అలాగే ఎస్టీ, మైనార్టీ సొసైటీలకు రూ. 10 కోట్ల చొప్పున ఫండ్స్ రిలీజ్ చేశారు. ఈ ఎమర్జెన్సీ ఫండ్స్ వినియోగించే అధికారాన్ని సొసైటీ సెక్రటరీకి దాఖలు పడేలా జారీ చేసిన ఆదేశాల్లో స్పష్టం చేశారు. హాస్టల్స్‌లోని సమస్యల సత్వర పరిష్కారం కోసం ఈ తరహా ప్రత్యేక ఫండ్స్‌ను సీఎం రేవంత్ రెడ్డి విడుదల చేశారు. అయితే రాష్ట్ర వ్యాప్తంగా వివిధ గురుకులాలు, హాస్టళ్లలో తరచూ సమస్యలు వెలుగులోకి వస్తున్నాయి. అవి మీడియా, సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. దీంతో ప్రతిపక్షాలు స్పందించి.. నిధుల లేమి వల్లే ఈ తరహా ఘటనలు చోటు చేసుకుంటున్నాయంటూ ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తున్నాయి. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి ఈ నిర్ణయం తీసుకున్నారు. అంటే ఫిజికల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఫుడ్, హెల్త్, టీచింగ్ తదితర సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం వైపు నుంచి నిధులు కోసం ఎదురు చూడకుండా ఉండేందుకు సీఎం రేవంత్ రెడ్డి ఈ వినూత్న ఆలోచన చేసినట్లు తెలుస్తుంది.

# హైడ్రా ఆపరేషన్స్..

## ఒకేసారి రూ. 1100 కోట్ల విలువైన భూమిని కాపాడిన సంస్థ

హైదరాబాద్, అక్టోబర్ 10 (నమస్తే ఉదయం)

నగరంలో పలు చోట్ల ఆక్రమణలను శుక్రవారం హైడ్రా తొలగించింది. ఒకేసారి నాలుగు ప్రాంతాల్లో కబ్జాల నుంచి ప్రభుత్వ భూమికి విముక్తి కల్పించింది. 12.50 ఎకరాల మేర ప్రభుత్వ భూమిని కాపాడింది. దీని విలువ రూ. 1100ల కోట్ల వరకూ ఉంటుందని అంచనా. బంజారాహిల్స్ రోడ్డు నంబరు 10లో మొత్తం 5 ఎకరాల మేర ఉన్న కబ్జాలను తొలగించింది. ఇక్కడ ఈ భూమి విలువ రూ. 750 కోట్ల వరకూ ఉంటుందని భావిస్తున్నారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో 7.50 ఎకరాల ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోగా.. రంగారెడ్డిజిల్లాలో ప్రజావసరాలకు ఉద్దేశించిన 680 గజాల స్థలాన్ని హైడ్రా శుక్రవారం కాపాడింది. షేక్‌పేట మండలం, బంజారాహిల్స్ రోడ్డు నంబరు 10లోని సర్వే నంబరు 403లోని 5 ఎకరాల ప్రభుత్వ భూమిని కబ్జాల చెర నుంచి హైడ్రా విడిపించింది. దీని విలువ రూ. 750 కోట్ల వరకూ ఉంటుందని అంచనా. లేని సర్వే నంబరు(403/52 )తో.. అన్ రిజిస్టర్డ్ సేల్‌డీడ్‌ను సృష్టించి ఈ భూమి తనదంటూ పార్థసారధి అనే వ్యక్తి కబ్జాకు పాల్పడినట్టు రెవెన్యూ అధికారులు హైడ్రాకు ఫిర్యాదు చేశారు. తాగు నీటి వ్యవస్థను మెరుగు పరిచేందుకు ఇందులో 1.20 ఎకరాల భూమిని జలమండలికి ప్రభుత్వం ఇచ్చినా అక్కడ పనులు చేయకుండా అడ్డుకుంటున్నారనేది మరో ఫిర్యాదు. ఈ రెండు ఫిర్యాదులను హైడ్రా క్షేత్రస్థాయిలో పరిశీలించి.. ప్రభుత్వ భూమిగా నిర్ధారించుకుని ఆక్రమణలను శుక్రవారం తొలగించింది. చుట్టూ ఫెన్సింగ్ వేసి బౌన్సర్లతో పాటు వేటకుక్కలతో కాపాలా పెట్టి అందరినీ భయభ్రాంతులకు గురిచేస్తుండడంతో పార్థసారథిపై బంజారా హిల్స్ పోలీసు స్టేషన్లో 4 క్రిమినల్ కేసులు కూడా నమోదయ్యాయి. కోర్టులో వివాదం ఉండగా.. మొత్తం 5 ఎకరాల భూమిని తన ఆధీనంలోకి తీసుకుని అందులో షెడ్డులు వేసి.. ప్రభుత్వ భూమినే అడ్డా వేసుకొని మద్యం సేవించి భయభ్రాంతులకు గురి





చేస్తున్నట్టు ఫిర్యాదులు ఉన్నాయి. ఫేక్ సర్వే నంబర్ (403/52) తో ప్రభుత్వ భూమి కొట్టేసే ప్రయత్నం చేస్తున్నారని రెవెన్యూ అధికారులు కేసులు పెట్టారు. షేక్పేట రెవెన్యూ అధికారుల లేఖ మేరకు భారీ బందోబస్తు మధ్య ఆక్రమణలను హైడ్రా తొలగించింది. పార్థసారథి వేసిన ఫెన్సింగ్ తో పాటు లోపల ఉన్న షెడ్డులను నేలమట్టం చేసింది. 5 ఎకరాల చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసి ప్రభుత్వ భూమిగా పేర్కొంటూ బోర్డులను హైడ్రా ఏర్పాటు చేసింది. కుత్బుల్లాపూర్ మండలం గాజులరామారం మహాదేవపురం లో పార్కులు, ప్రజావసరాలకు ఉద్దేశించిన స్థలాలు కబ్జాలకు గురి అవుతున్నట్టు వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో హైడ్రా క్షేత్రస్థాయిలో విచారించి శుక్రవారం చర్యలు తీసుకుంది. 3.50 ఎకరాల మేర పార్కు స్థలంలో ఆక్రమణలను తొలగించింది. మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా మేడ్చల్ విలేజ్ ఏజీ ఆఫీసు ఉద్యోగులకు చెందిన హౌసింగ్ సొసైటీ లే ఔట్‌లో కూడా పార్కులు, రహదారులు, ప్రజావసరాలకు ఉద్దేశించిన 3 ఎకరాల ల్యాండ్ కబ్జాకు గురి కాగా హైడ్రా శుక్రవారం ఆక్రమణలను తొలగించింది. రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్మెట్ మండలం తట్టి అన్నారం విలేజ్ శ్రీలక్ష్మి గణపతి కాలనీలో కూడా 680 గజాల మేర విస్తరించిన పార్కు ఆక్రమణలను కూడా హైడ్రా తొలగించింది. ఇందులో 270 గజాల ప్లాట్ తనకుందంటూ పార్కు స్థలంలోనే పాగా వేసేందుకు ప్రయత్నించగా స్థానికులు హైడ్రాను ఆశ్రయించారు. క్షేత్రస్థాయిలో విచారించిన దరిమిలా పార్కు స్థలాన్ని మొత్తం కాపాడి ఫెన్సింగ్ ఏర్పాటు చేసింది.





## హైదరాబాద్ సమగ్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

### భట్టి విక్రమార్క

భాగ్యనగరంలో ఎకరం భూమి రూ. 177 కోట్లు పలికిందంటేనే అర్థం చేసుకోవచ్చు: భట్టి

హైటెక్స్‌లో జరిగిన నరేడ్కో ప్రాపర్టీ షోను ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి

ఎలక్ట్రిక్ వాహనాలకు మినహాయింపు కల్పించినట్లు వెల్లడి

హైదరాబాద్, అక్టోబర్ 10 (నమస్తే ఉదయం)

హైదరాబాద్‌లో ఇటీవల జరిగిన ప్రభుత్వ వేలంలో ఎకరం భూమి రూ. 177 కోట్లకు అమ్ముడుపోవడం నగర రియల్ ఎస్టేట్ రంగం ఎంత వేగంగా అభివృద్ధి చెందుతుందో తెలియజేస్తోందని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క అన్నారు. హైటెక్స్‌లో జరిగిన తెలంగాణ నరేడ్కో ప్రాపర్టీ షోను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హైదరాబాద్ మహానగరాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయడానికి ప్రజాప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ప్రతి సంవత్సరం పట్టణాభివృద్ధి ప్రణాళిక వ్యయంలో భాగంగా బడ్జెట్‌లో రూ. 10,000 కోట్లు కేటాయిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. మురుగునీటి శుద్ధి ప్లాంట్లు, తాగునీటి అవసరాల కోసం దాదాపు రూ. 13,000 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. మరే ఇతర నగరంలో లేని విధంగా హైదరాబాద్‌లో 24 గంటలు నాణ్యమైన విద్యుత్, మంచినీటి సరఫరా జరుగుతోందని ఆయన అన్నారు. భవిష్యత్తులో నగరంలో ఎలక్ట్రికల్ బస్సులే నడుస్తాయని ఆయన తెలిపారు.

పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని ఎలక్ట్రిక్ వాహనాలకు పన్ను మినహాయింపులు కల్పించినట్లు ఆయన వెల్లడించారు. రియల్టర్లు, బిల్డర్లను సంపద సృష్టికర్తలుగా రాష్ట్ర ప్రభుత్వం గౌరవిస్తుందని ఆయన అన్నారు. వారి సమస్యలను పరిష్కరించడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఉప ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.





సీనియర్ పాత్రికేయులు కోట్ల చంద్రకాంత్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మైలార్ దేవ్ పల్లి డివిజన్ బీ ఆర్ ఎస్ అధ్యక్షుడు, మాజీ కౌన్సిలర్ ఎస్ వెంకటేష్ , నాయకులు రాము యాదవ్, రాజేష్ యాదవ్, కొంపల్లి జగదీష్, రాజు, నరేష్, ఉప్పల్ శీను, బాలరాజు యాదవ్, , సింహాద్రి, సునీల్ , రాజ్ కుమార్, వెంకటరమణ, రామకృష్ణ , శేఖర్, నరేందర్ తదితరులు

## ట్రంప్‌కు దక్కని నోబెల్

### వెనిజులా ప్రజాస్వామ్య ఉద్యమకారిణి మరియా కొరినా మచాడోకు శాంతి బహుమతి పురస్కారం



న్యూఢిల్లీ, అక్టోబర్ 10 (నమస్తే ఉదయం): అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఎంతోకాలంగా ఆశిస్తున్న నోబెల్ శాంతి బహుమతి ఈసారి కూడా ఆయనకు అందని ద్రాక్షగానే మిగిలింది. భారత్-పాకిస్థాన్ మధ్య యుద్ధాన్ని తానే ఆపానంటూ చేసిన ప్రచారంతో సహా, అనేక వివాదాస్పద వాదనలతో ఈ పురస్కారం కోసం తీవ్రంగా ప్రయత్నించిన ట్రంప్‌కు నిరాశే ఎదురైంది. 2025 సంవత్సరానికి గాను ప్రతిష్ఠాత్మక నోబెల్ శాంతి బహుమతిని వెనిజులాకు చెందిన విపక్ష నేత, ప్రజాస్వామ్య ఉద్యమకారిణి మరియా కొరినా మచాడోకు అందిస్తున్నట్లు నోబెల్ కమిటీ ప్రకటించింది.

## నియోజకవర్గంలో విద్యుత్ మౌలిక సదుపాయాలు కల్పించాలి:

### ఎమ్మెల్యే జిఎంఆర్

దేవరకద్ర, అక్టోబర్ 10(నమస్తే ఉదయం) దేవరకద్ర నియోజక వర్గంలో ప్రజల అవసరాల కనుగుణంగా విద్యుత్ మౌలిక సదుపాయాలు కల్పించాలని ఎమ్మెల్యే జిఎంఆర్ టీజీ ఎస్పీడీసీఎల్ సిఎండి ముషారఫ్ ను కోరారు. శుక్రవారం హైదరాబాదులోని మింట్ కాంపౌండ్ లో ఎమ్మెల్యే జిఎంఆర్ టీజీ ఎస్పీడీసీఎల్ సిఎండి ముషారఫ్ అలీను దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి ను కలిసి నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలలో గల వ్యక్తి సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా నియోజకవర్గానికి చెందిన మూడు డివిజన్స్ పరిధిలో కొత్త కాలనీలకు సంబంధించిన ఎల్ టి , వ్యవసాయ, హెచ్ టి లైన్లకు లైనులకు సంబంధించిన అంశాలపై చర్చించి దేవరకద్ర నియోజకవర్గ విద్యుత్ అవసరాల కోసం కొత్తగా ట్రాన్స్ఫార్మర్లు కేటాయించాలని





టి జి ఎస్ పి డి సి ఎల్ సి ఎం డి ముషారఫ్ తో సమావేశమైన ఎమ్మెల్యే జిఎంఆర్

కోరారు, లోవోల్టేజ్ సమస్యను పరిష్కరించాలని, అదేవిధంగా జడ్చర్ల సబ్ డివిజన్ పరిధిలోని భూత్పూర్, అడ్డాకుల, మూసాపేట్ మండలాలను తొలగించి, ఈ మూడు మండలాలకు ఒక సబ్ డివిజన్ కొత్తగా ఏర్పాటు చేయాలని, అదేవిధంగా నియోజకవర్గంలో జానంపేట్ వద్ద ట్రాన్స్ఫార్మర్ రిపేరింగ్ సెంటర్ ఏర్పాటు చేయాలని సిఎండి ముషారఫ్ ని కోరారు. అందుకు సీఎం డి ముషారఫ్ సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే జిఎంఆర్ తెలిపారు.



# దత్తాత్రేయ స్వామి కృపతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలి

### టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్

కూకట్‌పల్లి, అక్టోబర్ 10 (నమస్తే ఉదయం) కూకట్ పల్లి నియోజకవర్గం, ఫతేనగర్ డివిజన్ పరిధిలోగల శివాలయంలో శుక్రవారం కాంగ్రెస్ నాయకుడు నరసింహ ఆధ్వర్యంలో దత్తాత్రేయ స్వామి హెూమ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిపిసిసి ఉపాధ్యక్షుడు, జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. హెూమ క్రతువులో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ మహాదేవుడు, దత్తాత్రేయ కృపతో ప్రజలందరూ బాగుండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, వరహాల స్వామి, మధురి రామ్, అరుణ్, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



# దేవాలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలు

### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు

కూకట్ పల్లి, అక్టోబర్ 10 (నమస్తే ఉదయం) పవిత్రమైన దేవాలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలుగా వెలుగొందుతున్నాయని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు అన్నారు. వెంకటేశ్వర నగర్‌లో గల శ్రీ అభయాంజనేయ స్వామి సమేత శ్రీ కోదండరామాలయం పునర్నిర్మాణ కార్యక్రమంలో భాగంగా ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు శుక్రవారం దేవాలయాన్ని దర్శించి ఆశీర్వాదాలు పొందారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ని ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేవాలయాల నిర్మాణా లను చేపట్టడం బృహత్కర కార్యక్రమం అన్నారు. శ్రీ కోదండ రామస్వామి ఆలయ నిర్మాణం కోసం తన వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కె. పి. రాములు సాగర్, గౌరవాధ్యక్షులు వెంకట్ స్వామి సాగర్, అధ్యక్షుడు జె. సుధాకర్ రావు, ప్రధాన కార్యదర్శి చింతకాయల హనుమంతరావు (అనిల్), కోశాధికారి, కె. లక్ష్మణ్, జి.సంజీవరెడ్డి, కె. పి. రామ్ సాగర్, వేముల ఆంజనేయులు జి. యన్. రెడ్డి, వై. హరినాథ్, ఆర్. కె. దయాసాగర్, ఎన్. గంగాధర్ సాగర్, చంద్రమోహన్ సాగర్, శివసాగర్, శ్రీనివాస్ సాగర్, కిషోర్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# సి.ఎం.ఆర్. రైస్ వెంటనే అందించాలి

### మిల్లర్లను ఆదేశించిన అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్ షాలోమ్...



జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 10(నమస్తే ఉదయం): జిల్లా కలెక్టర్ కార్యాలయ ప్రధాన సమావేశపు హాల్ లో శుక్రవారం జిల్లా పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని రైస్ మిల్లర్స్ తో రబీ రైస్, 2025-26 ఖరీఫ్ సీజన్ లో వచ్చే ధాన్యం దిగుమతిపై సమావేశం ఏర్పాటు చేశారు. రైస్ మిల్లర్లు ఇంకనూ ప్రభుత్వం కు పంపవలసిన 2024.25 రబీ బియ్యం వెంటనే అప్పగించాలని ఆదేశించారు.ప్రస్తుత సీజన్ 2025.26 ఖరీఫ్ లో అందరికి ఆమోదయోగ్యంగా రైస్ మిల్లర్ల అధ్యక్షులు కోరిన ప్రకారం ధాన్యం కేటాయింపు చేస్తామన్నారు. రైస్ మిల్లర్లు అందరు ప్రభుత్వ నిబంధన ప్రకారం బ్యాంకు గ్యారంటీ వెంటనే పౌరసరఫరాల డి.ఎం.కు సమర్పించాలని, అదేవిధంగా మిల్లర్ల అగ్రిమెంట్ కూడా వెంటనే ఇవ్వాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డిసిఎస్.ఓ సరస్వతి, ఏసీఎస్ఓ డిఎం, పౌరసరఫరా శాఖ డిటి, సీయస్ లు అదేవిధంగా జిల్లాలోని రైస్ మిల్లర్, బాయిల్డ్ మిల్లర్ల అధ్యక్షులు పెద్ది వెంకటనారాయణ గౌడ్, బెల్దే వెంకన్న రైస్ మిల్లర్లు యాజమానులు పాల్గొన్నారు.



# పేదల ఆకలి తీర్చేందుకే 'ఇందిరమ్మ క్యాంటీన్'

### ఆహార నాణ్యత, రుచిపై సంతృప్తి వ్యక్తం చేసిన ప్రజలు

### త్వరలో టిఫిన్ సేవలు ప్రారంభం: కాంగ్రెస్ నేతలు

కూకట్‌పల్లి, అక్టోబర్ 10 (నమస్తే ఉదయం)తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'ఇందిరమ్మ క్యాంటీన్'లో పేదలకు అందుతున్న భోజనం నాణ్యత, రుచిని కూకట్‌పల్లి కాంగ్రెస్ నాయకులు శుక్రవారం పరిశీలించారు. కూకట్‌పల్లి నియోజకవర్గ మాజీ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ నేతలు క్యాంటీన్‌ను సందర్శించి స్వయంగా భోజనం చేశారు. పప్పు, కర్రి, పచ్చడి తో భోజనం రుచిగా ఉన్నట్లు నేతలు తెలియజేశారు. ఈ సందర్భంగా అక్కడ భోజనం చేస్తున్న స్థానికులతో నేతలు మాట్లాడి ఆహారం ఎలా ఉందో అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం క్యాంటీన్‌లో మధ్యాహ్న భోజనం మాత్రమే అందిస్తున్నారు. రూ. 5 చెల్లించి పేదలు కడుపునిండా భోజనం చేస్తున్నారు. ఒక భోజనం పూర్తి ఖరీదు రూ. 29.83 కాగా, ఇందులో లబ్ధిదారుడు రూ.5 చెల్లిస్తుండగా, మిగిలిన రూ. 24.83ను జీహెచ్ఎంసీ సబ్సిడీ రూపంలో భరిస్తోంది. భోజనం నాణ్యత, రుచి చాలా బాగున్నాయని, ఇంత తక్కువ ధరలో మంచి ఆహారం దొరకడం సంతోషంగా ఉందని స్థానికులు నేతలకు తెలిపారు. ప్రజల నుంచి సానుకూల స్పందన రావడంతో నాయకులు సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం సతీష్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద ప్రజల సంక్షేమం, ఆకలి తీర్చాలనే సంకల్పంతోనే ఈ ఇందిరమ్మ క్యాంటీన్‌లను తిరిగి ప్రారంభించారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ పేద ప్రజల శ్రేయస్సు కోసం కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా నేతలు ముఖ్యమైన ప్రకటన చేశారు. ప్రస్తుతం మధ్యాహ్నం 12:00 గంటల నుంచి 2:30 గంటల వరకు భోజనం అందిస్తుండగా, త్వరలోనే ఉదయం 7:00 గంటల నుంచి 9:30 గంటల వరకు కేవలం రూ. 5 కే టిఫిన్ సేవలను కూడా ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు కరుణాకర్ నాయుడు, కెపిహెచ్బి డివిజన్ ప్రెసిడెంట్ తమ్మినేని ప్రవీణ్ కుమార్, బాలాజీ నగర్ డివిజన్ ప్రెసిడెంట్ కృష్ణ రాజ్ పుత్, మేకల మైకల్, ఏఎంసి డైరెక్టర్ ఫణీంద్ర, డివిజన్ సీనియర్ నాయకులు రాజేష్ గౌడ్, కృష్ణారెడ్డి, పవన్ తదితరులు పాల్గొన్నారు

# నేడు గగన్ పహాడ్, కాటేడాన్, హిమాయత్ సాగర్, కిస్మత్ పూర్‌లో విద్యుత్ సరఫరాలో అంతరాయం



రాజేంద్రనగర్/బండ్లగూడ, అక్టోబర్ 10(నమస్తే ఉదయం) కిస్మత్ పూర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో డిఫెన్స్ కాలనీ విద్యుత్ ఫీడర్ పరిధిలో శనివారం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఆర్ వి నిర్మల్, ట్రంపు విల్లా, సాయిబాబా కాలనీ, డిఫెన్స్ కాలనీ, రామ్ కి విల్లా, ఖాదర్ ఎన్నారై, ఎల్వి ప్రసాద్ విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన కే టి టి కాలనీ, శ్రీ బాలాజీ ఎంక్లేవ్, రాజా క్షేత్ర, గిరి దారి, గిరిదారి విస్టా, దర్గా కలుస్తాం, నమః, మ్యాప్ ఫర్ కన్స్ట్రక్షన్ 80 యార్డ్స్, 60 ఇయర్స్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరాల అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ మల్లేష్ రాజు తెలిపారు.

#### గగన్ పహాడ్ లో

గగన్ పహాడ్ విద్యుత్ సెక్షన్ పరిధిలో శనివారం ఆర్ఈసి విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన ఆరంఘర్ రోడ్డు, జి కాటేదాన్, తమిళనాడు హెూటల్, బుద్వేల్ ప్రాంతాలలో ఉదయము 10:00 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, పహల్ ఫుడ్ విద్యుత్ ఫీడర్ పరిధి, శివాజీ నగర్ పారిశ్రామికవాడ విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన శివాజీ నగర్ పారిశ్రామిక వాడ, జల్పల్లి రోడ్డు ప్రాంతాలలో మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ రవీందర్ తెలిపారు.

#### కాటేడాన్ లో

కట్టేదాం విద్యుత్ సెక్షన్ పరిధిలో శనివారం ఉదయం 9:00 నుండి 12 గంటల వరకు దుర్గా నగర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన దుర్గా నగర్, దుర్గా హిల్స్, టీఎన్జీవో కాలనీ, అయ్యప్ప స్వామి టెంపుల్, మైలార్దేవ్పల్లి, కళ్ళు కాంపౌండ్, శాంతినగర్, గణేష్ నగర్, స్వప్న టాకీస్, ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు కాటేదాన్ విద్యుత్ ఫీడర్ 2 ప్రాంతాలలో గల ప్రాంతాలైన విశ్వకర్మ ఇంజనీరింగ్, బ్యాటరీ కంపెనీ, బసప్ప హెూటల్ లేన్, హనుమాన్ టెంపుల్ ప్రాంతం, మినార్ హెూటల్, స్వప్న టాకీస్ ప్రాంతం లలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ ప్రవీణ్ తెలిపారు.

#### హిమాయత్ సాగర్ లో

హిమాయత్ సాగర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో శనివారం ఉదయం 11 గంటల నుండి 11:30 వరకు వివిధ మరమ్మత్తుల నిమిత్తం విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ అమర్ సింగ్ తెలిపారు. ఈ సెక్షన్ పరిధిలోని స్నేహిత హిల్స్ విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన స్నేహిత హిల్స్ ఫేస్ -1,2, రాజీవ్ గృహకల్ప భవన సముదాయం ప్రాంతం, సిబిల్ సిటీ ప్రాంతంలలో విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ తెలిపారు .విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.



ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలిస్తున్న కలెక్టర్ సంతోష్

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలి: జిల్లా కలెక్టర్ సంతోష్

గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 10(నమస్తే ఉదయం) ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులందరూ సకాలంలో నిర్మించుకునేలా సంబంధిత అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ అన్నారు. శుక్రవారం ఇటిక్యాల మండలం జింకలపల్లి గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను కలెక్టర్ పరిశీలించారు. గ్రామంలో మొత్తం 26 మందికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరైనప్పటికీ 8 మంది లబ్ధిదారులు మాత్రమే నిర్మాణాలు చేపట్టారని, మిగతా వాళ్లు కూడా నిర్మించుకునేలా ప్రోత్సహించాలన్నారు. ఇసుక కొరత కారణంగా నిర్మాణం ఆలస్యం అవుతుందని పలువురు లబ్ధిదారులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఇసుక కొరత లేకుండా లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణం వేగవంతం చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు జిల్లాలో సకాలంలో పూర్తయి రాష్ట్రంలోనే ముందంజలో ఉండేలా చూడాలని అధికారులను కోరారు.కార్యక్రమంలో ఇటిక్యాల ఎంపీడీవో సయ్యద్ ఖాన్, పంచాయతీ కార్యదర్శి శారద, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.




# ఆశాలకు ప్రమోషన్లు ఇవ్వాలి. సిఐటియు

గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 10 (నమస్తే ఉదయం) ఆశ వర్కర్ల సమస్యలపై కమిషనరేట్ ను ముట్టడించిన సందర్భంగా ప్రభుత్వము, అధికార యంత్రాంగం ఇచ్చిన హామీ మేరకు అర్హులైన ఆశ వర్కర్లు అందరికీ ప్రమోషన్ సౌకర్యం కల్పించాలని తెలంగాణ వాలంటరీ , కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయు అనుబంధం) జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పద్మ, సునీత డిమాండ్ చేశారు.శుక్రవారం జిల్లా కేంద్రంలోని స్థానిక వాల్మీకి కమిటీ హాల్లో జరిగిన గద్వాల,ఉప్పేర్ %ూాఎజ% ల మహాసభలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దశాబ్దాల తరబడి గ్రామీణ,పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు విశేషమైన సేవలు అందిస్తున్నప్పటికీ ప్రమోషన్ల విషయంలో అన్యాయానికి గురి అవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికే విధి నిర్వహణలో ఎంతో మంది ఆశ వర్కర్లు, ఎటువంటి ప్రమోషన్లు అందుకోలేక మధ్యలోనే మరణించారని వారి కుటుంబ సభ్యులకు ఎటువంటి సహకారం అందడం లేదన్నారు.కమిషనర్ ముట్టడి సందర్భంగా ఏఎన్ఎం ట్రైనింగ్ పూర్తి చేసిన ఆశలకు ఏఎన్ఎం పోస్టుల్లో ప్రమోషన్ సౌకర్యం కల్పిస్తామని, వెయిటేజ్ మార్కులు నిర్ణయిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. కానీ ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయకపోగా అదనపు పని భారాలతో ఇబ్బందులకు గురి చేస్తున్నదని విమర్శించారు.సంవత్సరాల పాటు సేవలు చేసిన ఎటువంటి ప్రమోషన్లు లేక ఆశలు పదవి విరమణ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.తక్షణమే అర్హులైన ఆశలకు ఏఎన్ఎం లుగా ప్రమోషన్ సౌకర్యం కల్పించాలని, ఇచ్చిన హామీ ప్రకారం ఆశలకు ఇన్సూరెన్స్ 50 లక్షలు చెల్లిస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని మట్టి ఖర్చులకు 50 వేల రూపాయలు చెల్లించాలని, ఖాళీగా ఉన్న ఆశ వర్కర్ల పోస్టులో భర్తీ చేయాలని పారితోషికం లేని పనులు చేయించరాదని డిమాండ్ చేశారు.అనంతరం ఉప్పేరు గద్వాల %ూాఎజ% ల వారిగా నూతన కమిటీలను ఎన్నుకున్నారు.

ఉప్పేర్ %ూాఎజ : అధ్యక్ష కార్యదర్శులుగా నర్సింగమ్మ, పద్మ, ఉపాధ్యక్షులుగా అభేద, వరలక్ష్మి, సహాయ కార్యదర్శులుగా కల్పన,కవిత, కోశాధికారిగా లక్ష్మి, కమిటీ సభ్యులుగా రాధా, సుజాత, పావని, సాయమ్మ, గోవిందమ్మ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.

గద్వాల %ూాఎజ : అధ్యక్ష కార్యదర్శులుగా శ్రీదేవి, పద్మ, ఉపాధ్యక్షులుగా శ్వేత, సునీత, సహాయ కార్యదర్శులుగా లక్ష్మి, జయలక్ష్మి, కోశాధికారిగా రమాబాయి, కమిటీ సభ్యులుగా కే లక్ష్మి, కవిత, నాగ ప్రమీల, జయమ్మ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు జిల్లా కార్యదర్శి వివి నరసింహ, జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ పాల్గొన్నారు.

# గుండెపోటుతో సీనియర్ నేత, మాజీ సర్పంచ్ మృతి



ధరూర్, అక్టోబర్ 10(నమస్తే ఉదయం)ఉమ్మడి ధరూర్ మండలం సీనియర్ నేత కొండాపురం మాజీ సర్పంచ్ లింగమొల్ల రంగారెడ్డి(75) గుండెపోటుతో ఆకస్మికంగా మరణించారు.శుక్రవారం సాయంత్రం ఆయన ఇంట్లో అస్వస్థతకు గురయ్యారు. చికిత్స కోసం స్థానిక ఆసుపత్రికి తీసుకువెళ్లే సమయంలో అప్పటికే మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. గత టీడీపీ ప్రభుత్వ హయంలో సామాన్య కార్యకర్తగా తన రాజకీయం ప్రారంభించి ఎంతో రాజకీయ పరిణితి సాధించారు. రాజకీయంగా అందరికీ సుపరిచితులు ఉమ్మడి ధరూర్ మండలంలో రాజకీయంగా ఆయన చెరగని ముద్ర వేసుకున్నారు. సౌమ్యుడిగా ఆయనకు పేరుంది. అందరికీ ఆప్తమిత్రుడిలా వెలిగి.. జననేతగా ప్రజలతో సన్నిహితంగా ఉంటూ.. అందరి హృదయాలను గెలిచి మంచితనంతో అందరి జ్ఞాపకాలలో శాశ్వతంగా నిలిచిపోయారు.

# దేశంలోనే మొదటిసారిగా రిజర్వేషన్ల కోసం కృషి చేస్తుందే కాంగ్రెస్ పార్టీ

### బీసీల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుంటే బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు విఫలం చేస్తున్నారు:

### కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు గాదె శివ చౌదరి



కూకట్‌పల్లి, అక్టోబర్ 10 (నమస్తే ఉదయం)బడుగు, బలహీన వర్గాల (బీసీ) అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కృషిపై నీళ్లు చల్లటానికి బీజేపీ, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రయత్నం చేస్తున్నారని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు గాదె శివ చౌదరి ఓ ప్రకటనలో తెలిపారు. అనంతరం శివ చౌదరి మాట్లాడుతూ కొంతమంది బీసీ కుల సంఘ నాయకులు వారి స్వార్థం కోసం బిఆర్ఎస్, బీజేపీ కి తొత్తులుగా పనిచేస్తున్నారని, వారి రాజకీయా ఆటలో బీసీ లు బలి కావద్దని అన్నారు. దేశంలోనే మొదటిసారిగా జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్ల కోసం కృషి చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమేనని గర్వంగా చెప్పుకుంటామని అన్నారు. గుర్తుంచుకోండి బీసీ సోదరులారా! బీసీ రిజర్వేషన్లు సాధించాలంటే కాంగ్రెస్ తప్పనిసరిగా జూబ్లీహిల్స్ ఎన్నిక గెలవాలి, లేదంటే కాంగ్రెస్ ప్రభుత్వం చేసే ప్రతి ప్రయత్నానికి బిఆర్ఎస్, బిజెపి అడ్డు తగులుతూనే ఉంటాయని, ఆ రెండు పార్టీలు ఒక్కటే, తోడుదొంగలు అని అన్నారు. అభివృద్ధి కోసం కృషి చేస్తున్న కాంగ్రెస్ పార్టీతో ప్రజలు మమేకమై జూబ్లీహిల్స్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని అధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు.

# ఘనంగా కోట్ల చంద్రకాంత్ జన్మదిన వేడుకలు

బుద్వేల్, అక్టోబరు 10 (నమస్తే ఉదయం): సీనియర్ పాత్రికేయులు కోట్ల చంద్రకాంత్ జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు, సహచర పాత్రికేయుల ఆధ్వర్యంలో కోట్ల చంద్రకాంత్ జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. శంషాబాద్ వెండికొండ సిద్దేశ్వర స్వామీ దేవాలయం సమీపంలో.... శంషాబాద్ వెండికొండ సిద్దేశ్వర స్వామి దేవాలయం సమీపంలో గల వ్యవసాయ క్షేత్రంలో కోట్ల చంద్రకాంత్ జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీసీ సమాజ్ వ్యవస్థాపకులు సూర్యరావు, నాయకులు సోమ శ్రీనివాస్ గుప్తా, కాళీ చరణ్ పహిల్వాన్ , మున్నా పహిల్వాన్ , గాంధీభవన్ విజయ్ కుమార్ పహిల్వాన్, దాసన్న, పాత్రికేయులు అప్పారెడ్డి గూడెం భీమయ్య, బుడిగెల బాబురావు, గద్దె యాదగిరి, కోరని మహేష్, లక్ష్మణ్, ఎం శ్రీనివాస్, శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




కుటుంబ సభ్యుల తో కలిసి కేక్ కట్ చేస్తున్న కోట్ల చంద్రకాంత్



కోట్ల చంద్రకాంత్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన సహచర పాత్రికేయులు



సీనియర్ పాత్రికేయులు కోట్ల చంద్రకాంత్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న స్నేహితులు



కోట్ల చంద్రకాంత్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు సోమ శ్రీనివాస్ గుప్తా

# దాబాల్లో యథేచ్ఛగా మద్యం సిట్టింగ్‌లు

## పట్టించుకోని ఎక్సైజ్ అధికారులు

గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 10 (నమస్తే ఉదయం) జోగులాంబ గద్వాల జిల్లాలో దాబాలు, హెూటళ్లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్‌లు మద్యం సిట్టింగ్‌లకు అడ్డాలుగా మారా యి. పగలు, రాత్రి తేడా లేకుండా మద్యం సిట్టింగ్ లు కొనసాగుతున్నాయి. ఉదయం 10గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు దాబాలు, ఫాస్ట్‌ఫుడ్ సెం టర్‌లలో మద్యం సిట్టింగ్‌లు కొనసాగుతున్నాయి. జిల్లాలో జాతీయ రహదారి వెంట ఉన్న ధాబాల్లో మద్యం విక్రయాలతో పాటు సిట్టింగులు జోరుగా కొనసాగుతుండటంతో మద్యం మత్తులో వాహనాలను అతివేగంతో నడుపుతూ రోడ్డు ప్రమాదాలకు కారణమవుతున్నారు. ఈ ప్రమాదాలలో ప్రాణనష్టం జరగడమే కాకుండా అనేక మంది క్షతగ్రాతులు అవుతున్నారు. బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారిపై పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టుల పేరుతో తనిఖీలు నిర్వహించి జరిమాన విధిస్తున్నారు కాని దాబాలలో అక్రమ సిట్టింగ్ లపై చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. అలంపూర్ గద్వాల నియోజకవర్గాలలోని ఆయా మండలాలో వెలసిన దాబా హెూటళ్లలో యథేచ్ఛగా సిట్టింగులు నిర్వహిస్తున్నారు. నిబంధనల ప్రకారం భోజన సదుపాయాలు మాత్రమే కల్పించాల్సిన దాబా హెూటళ్లు యథేచ్ఛగా మద్యం సిట్టింగులు చేస్తున్నారు. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వీటిపై చర్యలు తీసుకోవాల్సిన ఎక్సైజ్ అధికారులు మామూలుగా తీసుకోవడంతో వాటి నిర్వహణ 'మూడు పెగ్గులు%-%ఆరు గ్లాసులు'గా వర్ధిల్లుతోంది. ఇవే కాకుండా గ్రామాల్లో బెల్టు షాపులు పుట్టగొడుగుల్లా పుట్టుకు వచ్చాయి. నివాస ప్రాంతాల్లోనే ఈ బెల్టు షాపులు ఉండడంతో రాత్రి వేళల్లో మందు బాబులు వేసే వీరంగానికి ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం దాబా హెూటళ్లలో కేవలం భోజన సదుపాయం మాత్రమే ఉండాలి. దీనిపై అధికారుల నియంత్రణ కొరవడింది. ఏదైనా సంఘటన జరిగితే హడావుడి చేసే అధికారులు వీటిని నియంత్రించడంలో పూర్తిగా విఫలమయ్యారు.



### అంతంతమాత్రంగానే పోలీసు, ఎక్సైజ్ తనిఖీలు

జాతీయ రహదారికి ఇరువైపులా ఉండే దాబాలలో పోలీసులు, ఎక్సైజ్ అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు చేయాల్సి ఉంటుంది. దాబాల్లో మద్యం సిట్టింగ్‌లు గానీ, మద్యం అమ్మకాలు గానీ లేకుండా చూడాల్సిన బాధ్యత వారిదే. కానీ జిల్లాలో ఉన్న జాతీయ, రాష్ట్ర రహదారికి ఇరువైపులా ఉన్న దాబాల్లో పోలీసు, ఎక్సైజ్ అధికారులు అడపాదడపా తనిఖీలు చేసి చేతులు దులుపుకొంటున్నారు. రాత్రి సమయాల్లో దాబాల నిర్వాహకులు మద్యం సిట్టింగ్‌లను జోరుగా కొనసాగిస్తున్నట్లు పోలీసు, ఎక్సైజ్ అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ వారు పట్టించుకోవడం లేదని, చూసీ చూడనట్లుగా వ్యవహరిస్తున్నట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు. దాబాల నిర్వాహకులు ఇచ్చే మామూళ్లకు ఆయా శాఖల అధికారులు తలొగ్గుతూ సక్రమంగా తనిఖీలు నిర్వహించడం లేదని విమర్శలు వెల్లువెత్తున్నాయి. ఈ దాబాల్లో మద్యంలో తాగిన వాహనదారులు అతివేగంగా వాహనాలను నడుపుతూ ప్రమాదాలకు కారకులవుతున్నారని స్థానిక ప్రజలు వాపోతున్నారు.

### సిట్టింగ్‌లు నిర్వహిస్తే కేసులు: ఎక్సైజ్ సీఐగణపతి రెడ్డి

గద్వాల్ సర్కిల్ పరిధిలో దాబాలు, ఫాస్ట్‌ఫుడ్ సెం టర్‌లలో మద్యం సిట్టింగ్‌లు నిర్వహిస్తే కేసులు న మోదు చేస్తాం. దాబాలు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్‌లలో మద్యం సిట్టింగ్‌లు నిర్వహిస్తే యజమానులపై కేసులు నమోదు చేస్తాం.




జాతీయ బాల బాలికల దినోత్సవం సందర్భంగా గాయత్రి జూనియర్ కళాశాలలో మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి విక్రమ్

## అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా న్యాయ సేవధికారి సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జ్ సి.విక్రమ్

జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 10(నమస్తే ఉదయం): జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ చైర్మన్, ప్రధాన న్యాయమూర్తి బి.ప్రతిమ ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జ్ సి.విక్రమ్ పట్టణం లోని గాయత్రి జూనియర్ కాలేజీలో బాలికలకు ఫోక్సో, చైల్డ్ మ్యారేజెస్ లపై న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. అక్టోబర్ 11 న ఇంటర్నేషనల్ గర్ల్ చైల్డ్ డే సందర్భంగా బాలికలతో మాట్లాడుతూ... అపరిచేత వ్యక్తులతో జాగ్రత్తగా ఉండాలి అన్నారు. తెలియని వారు అయినా తెలిసినవారు అయినా మగవారితో జాగ్రత్తగా ఉండాలన్నారు .ఎవరైనా మీ వెనకబడి ఫాలో అవుతున్న లేదా బ్యాడ్ వర్డ్స్ మాట్లాడిన వెంటనే తల్లిదండ్రులకు గాని టీచర్లకు గాని తెలియజేయాలన్నారు. ఎవరైనా మీరు చెప్పిన మాటలు వినకపోతే పోలీసులకు గాని లేదా భరోసా సెంటర్ కి గాని లేదా జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థకు గాని తెలియజేయాలన్నారు. పోక్సో చట్టం ప్రకారము ఎవరైనా బాలికలపై అఘాయిత్యము చేస్తే వారికి పది సంవత్సరముల పైన శిక్ష పడే అవకాశం ఉందదన్నారు.. బాలికలు ధైర్యంగా ఉండాలని, సమస్య వచ్చినప్పుడు ఎదుర్కొనే సామర్థ్యం ఉండాలన్నారు. మీ ఫ్రెండ్స్ కైనా చెప్పండి, ఒంటరిగా మీకు మీరే బాధ పడుతూ ఉండవద్దన్నారు. తర్వాత (చైల్డ్ మ్యారేజెస్) బాల్యవివాహాల గురించి తెలియజేశారు 18 సంవత్సరాల లోపు ఉన్న బాలికలు వివాహము చేసుకున్నట్లయితే ఆ వివాహము చెల్లదని, చేసుకున్న వారికి శిక్ష తప్పదన్నారు. కార్యక్రమంలో భరోసా సెంటర్ కోఆర్డినేటర్ బి సుధ గుడ్ టచ్ బాడ్ టచ్ గురించి వివరించారు .ఈ కార్యక్రమానికి జిల్లా న్యాయ సేవధికారి సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జ్ సి.విక్రమ్ పాటు గాయత్రీ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ ఎన్.శ్రీనివాస్ , భరోసా సెంటర్ కోఆర్డినేటర్ బి.సుధా తదితరులు పాల్గొన్నారు.



పోగొట్టుకున్న బంగారు నెక్లెస్ ను తిరిగి బాధితురాలికి అప్పగిస్తున్న సీఐ సత్యనారాయణ రెడ్డి

## పోగొట్టుకున్న మూడు తులాల బంగారు నెక్లేస్‌ను తిరిగి బాధితురాలికి అప్పగించిన జనగామ పోలీసులు

### ఫిర్యాదుతో క్షణాల్లో స్పందించిన జనగామ పోలీసులు

జనగామ, జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 10 (నమస్తే ఉదయం) : ఓ మహిళా పోగొట్టుకున్న మూడు తులాల బంగారు నెక్లేస్ ను క్షణాల్లో దొరకబట్టి తిరిగి బాధితురాలికి జనగామ పోలీసులు అప్పగించిన సంఘటన శుక్రవారం జరిగింది. జనగామ సీఐ పి.సత్యనారాయణ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో పుట్ట శ్రావణ్ కుమార్ మరియు అతని భార్య పుట్ట అశ్విని ఇద్దరు భార్యాభర్తలు జిల్లాలోని మర్రిగడి గ్రామం నుండి పల్సర్ బండి పై జనగామ ఓల్డ్ బీట్ బజార్ నందు జ్యువెలర్స్ షాప్ వద్దకు వచ్చి వారి మూడు తులాల బంగారం నెక్లెస్ కు వంకు తెగిపోయిన దానిని అతికించుకొని ఆ నెక్లెస్ ను పుట్ట అశ్విని తన హ్యాండ్ బ్యాగ్ లో పెట్టుకొని ఆ బ్యాగ్ ను వారి పల్సర్ బండి పై పెట్టుకొని తిరిగి ఇంటికి వెళ్తుండగా మార్గ మధ్యలో చూసుకొనగా బ్యాగ్ కనపడలేదు. అది గమనించిన వెంటనే బాధిత మహిళా తన భర్తతో కలిసి వచ్చి జనగామ పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయగా జనగామ సీఐ ఆదేశాల మేరకు జనగామ పోలీసులు వెంటనే స్పందించి ఎస్ఐ భరత్ , క్రైమ్ సిబ్బంది బి.కరుణాకర్ వెంటనే సీసీ కెమెరాల ఆధారంగా దర్యాప్తు చేసి బ్యాగును వెతికి అందులో ఉన్న మూడు తులాల బంగారు నెక్లేస్ ను బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా సీఐ సత్యనారాయణ రెడ్డి ఎస్ఐ భరత్ మరియు క్రైమ్ సిబ్బంది బి.కరుణాకర్ లను అభినందించారు.

## ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టిన బొలేరో.. ఓ వ్యక్తి మృతి



గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 10(నమస్తే ఉదయం) గుర్తు తెలియని వాహనం ,ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టిన ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన శుక్రవారం గద్వాల టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో దౌదరపల్లి దర్గా సమీపంలో గల అవుటర్ రింగ్ రోడ్డు వద్ద చోటు చేసుకుంది. గద్వాల టౌన్ పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. కర్నూల్ జిల్లా డోన్ కు చెందిన బుడగజంగాల పెద్దయ్య(37) అనే వ్యక్తి గద్వాలలోని దౌదరపల్లి నివసిస్తూ గత కొన్నేళ్లుగా టూ వీలర్ పై ఊరూర తిరుగుతూ నిత్యావస వస్తువులు విక్రయిస్తూ జీవనం సాగిస్తుండు. ఈ క్రమంలో తన వ్యాపారం ముగించుకుని ఆలూరు నుంచి గద్వాలకు బైక్ పై వస్తున్న సమయంలో దౌదరపల్లి దర్గా వద్ద ఉన్న ఔటర్ రింగ్ రోడ్డు మీద ఎదురుగా వస్తున్న గుర్తు తెలియని బొలేరో వాహనం ఢీకొట్టడంతో బైక్ పై ఉన్న పెద్దయ్య సంఘటన స్థలంలో మృతి చెందాడు. మృతునికి భార్యతో పాటు నలుగురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు.




అర్షద్ ఉర్ రహమాన్ మృతదేహన్ని సందర్శించిన కొమ్మూరి ప్రతాప్ రెడ్డి

## అర్షద్ ఊర్ రెహమాన్ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

### అర్షద్ మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపిన డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, యువ నాయకులు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి

జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 10(నమస్తే ఉదయం): జనగామ జిల్లా కేంద్రంలోని స్థానిక 29వ వార్డు కాంగ్రెస్ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అనుచరుడు అర్షద్ ఊర్ రెహమాన్ (42) ఆనారోగ్యంతో మృతిచెందారు.విషయం తెలిసిన వెంటనే డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి లు వేర్వేరుగా భౌతికదేహాన్ని దర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ... "అర్షద్ విశ్వసనీయ కార్యకర్తగా పార్టీకి అంకితభావంతో సేవలందించారు. వారి సేవలు మరువలేనివి" అని తెలిపారు. అలాగే కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలుపుతూ ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, పట్టణ, మండల కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నేతలు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



కలెక్టర్ ఏఓ కు వినతిపత్రం ఇస్తున్న టీఆర్పి నాయకులు,

## హైకోర్టు స్టే విధించిండం వల్ల, బీసీల అందరికీ బ్లాక్ డే

### బీసీల అందరిని రాష్ట్ర ప్రభుత్వం అవమానించింది

### చిర్ర వీరాస్వామి, మంద దిలీప్ టీఆర్పి జిల్లా నాయకులు

జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 10(నమస్తే ఉదయం): బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య మరియు తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ల పిలుపు మేరకు శుక్రవారం జనగామ జిల్లా కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా, నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా నాయకులు చిర్ర వీరస్వామి మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికలలో 42% రిజర్వేషన్ కల్పించాలని తీసుకు వచ్చిన జీవో బలహీనమైనది , అందువల్లనే అగ్రకులాల వాళ్లు పిటిషన్ వేస్తే హైకోర్టు స్టే విధించిండం వల్ల, బీసీల అందరికీ బ్లాక్ డే అన్నారు. బీసీల అందరిని రాష్ట్ర ప్రభుత్వం అవమానించరన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్పి జిల్లా నాయకులు మంద దిలీప్ మాట్లాడుతూ 42% రిజర్వేషన్ కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, అనంతరం కలెక్టర్ ఏఓ కు వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో గండి ప్రవీణ్, శాడ నరేష్, దూసరి శంకర్ గౌడ్, ముక్క విష్ణు, ఎండి సిరాజ్ , జెనేష్, తదితరులు పాల్గొన్నారు



అంగన్వాడీల పనితిరుపై సమీక్షా చేస్తున్న జిల్లా కలెక్టర్

## అంగన్వాడి కేంద్రాల పనితీరు మెరుగు పరచాలి

### గర్భిణీలు, పిల్లల హాజరు శాతం పెరగాలి...

### వైద్యాధికారుల సహకారం తీసుకోవాలి...


### సిబ్బంది పనితీరు మెరుగుపరిచేందుకు అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేయాలి

### అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 10(నమస్తే ఉదయం): కలెక్టర్ కార్యాలయ సమావేశపు హాల్లో.... అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ, పనితీరు పై కలెక్టర్ సంబంధిత అధికారులతో సమగ్రంగా సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ అంగన్వాడీ కేంద్రాల కార్యకలాపాల ప్రగతిని శాఖ అధికారులు, సిబ్బందితో సమీక్షిస్తూ ఆరోగ్యవంతమైన సమాజం కొరకు పునాది లోనే పౌష్టికాహారం అందేలా చర్యలు తీసుకుంటున్నందున 100 శాతం ఫలితాలు ఉండాలన్నారు.హాజరు శాతం పెరగాలని, తగ్గకూడదన్నారు. తగ్గితే అందుకుగల కారణాలు విశ్లేషించి తదనుగుణంగా చర్యలు తీసుకోవాలన్నారు. చిన్నారులకు సామ్, మామ్ లను నమోదు చేసి ఆరోగ్యాల కనుగుణంగా వైద్యాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలన్నారు.అంగన్ వాడి కేంద్రాలకు సరఫరా చేస్తున్న కందిపప్పు, గ్రుడ్లు,బియ్యం నాణ్యతను ఎప్పటికప్పుడు పరిశీలించుకోవాలన్నారు.క్లస్టర్ వారీగా సమావేశాలు ఏర్పాటుచేసి అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ తీరు మెరుగుపరిచేందుకు అవగాహన పరచాలన్నారు.ఈ సమీక్ష సమావేశంలో ఆర్.బి.ఎస్.కె.డాక్టర్ అశోక్, సి.డి.పి.ఓ.లు,సూపర్ వైసర్ లు,పోషణ అభియాన్ సిబ్బంది పాల్గొన్నారు.

## 12న కడవెండి ముద్దు బిడ్డ మిడ్కో సమగ్ర సాహిత్యం ఆవిష్కరణ సభ

### వరంగల్‌లో దొడ్డి కొమురయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో




జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 10(నమస్తే ఉదయం): కడవెండి ముద్దు బిడ్డ, భారత విప్లవ ఉద్యమ చరిత్రలో చెరిగిపోని ముద్ర వేసిన గుముడవెల్లి రేణుక (మిడ్కో) సమగ్ర సాహిత్యం ఆవిష్కరణ సభను 12 అక్టోబర్ - ఆదివారం, ఉదయం 10.00 గంటలకు హరిత కాకతీయ, హన్మకొండలో దొడ్డి కొమురయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు నిర్వాహక ప్రతినిధులు అస్నాల శ్రీనివాస్, బిల్ల మహేందర్, బోనగిరి రాములు శుక్రవారం ఒక ప్రకటన లో తెలిపారు.

### రేణుక (మిడ్కో) నేపథ్యం.....

తెలంగాణ ప్రజల సాయుధ పోరాటంలో తొలి అమరుడైన దొడ్డి కొమురయ్య స్తూపం ముందు ఆడుతూ, పాడుతూ పెరిగి పెద్దయిన గుముడవెల్లి రేణుక, తిరుపతిలో న్యాయశాస్త్రం చదువు పూర్తి చేసి ఉద్యమబాట పట్టారు. మూడు దశాబ్దాల పాటు ప్రజా ఉద్యమాలలో పూర్తి స్థాయి కార్యకర్తగా పని చేసిన ఆమె మార్చ్ 31, 2025 న ఎన్కౌంటర్ అసువులు బాశారు. తన పాల్గొన్న, తనకు ప్రేరణనిచ్చిన ఉద్యమాలను, వాటి సామాజిక, ఆర్థిక నేపథ్యాలను పరిశోధించి, వాటిని ప్రత్యక్షంగా పరిశీలించి మిడ్కో, దమయంతి లాంటి అనేక కలం పేర్లతో వేలాది పేజీల సాహిత్య సృష్టి చేశారు. వాటిలో కథలు, వ్యాసాలు, నిజనిర్ధారణ నివేదికలు, పుస్తక పరిచయాలు... ఇలా ఎన్నో ఉన్నాయి.. వీటిలో కొన్ని మెట్లమీద, ప్రవాహం, విముక్తిబాటలో అనే 3 సంపుటాలుగా బి. అనూరాధ సంపాదకత్వంలో విరసం ప్రచురణలో వెలువడ్డాయి.

ఈ పుస్తకాల ఆవిష్కరణ సభకు వక్తలుగా పి. వరలక్ష్మి, ప్రొఫెసర్ సూరేపల్లి సుజాత, గోరటి అరుణ, రమక్క డాక్టర్ అస్నాల విమల, శాఖమూరి రవి, డాక్టర్ ఏరుకొండ నరసింహుడు, గుముడవెల్లి సోమయ్య, తదితరులు పాల్గొంటున్నారన్నారు.. ఉద్యమకారిణిగా, రచయితగా, సామాజిక శాస్త్రవేత్తగా భారత సామాజిక, సాహిత్య చరిత్రలో తనదైన ముద్ర వేసిన గుముడవెల్లి రేణుక పుస్తకాల ఆవిష్కరణ సభకు హాజరు కావాలని ఉమ్మడి వరంగల్ జిల్లా సాహితీకారులకు, ప్రజాస్వామికవాదులకు, పరిశోధక విద్యార్థులకు, వివిధ ప్రజాస్వామిక సంస్థల పెద్దలకు నిర్వాహకులు విజ్ఞప్తి చేసారు.



ఆర్ అండ్ బి ప్రిన్సిపల్ సెక్రెటరీ వికాస్ రాజ్ నుండి నిధుల విడుదల జీవో కాపీని స్వీకరిస్తున్న ఎమ్మెల్యే జిఎంఆర్

## ఊక చెట్టు వాగుపై నిర్మిస్తున్న బ్రిడ్జి కోసం నిధులు మంజూరు

### ఎమ్మెల్యే జిఎంఆర్ ప్రత్యేక నిధులు విడుదల

కొత్తకోట, అక్టోబర్ 10(నమస్తే ఉదయం)ఊక చెట్టు వాగుపై నిర్మిస్తున్న బ్రిడ్జి పనుల కోసం ఎమ్మెల్యే జిఎంఆర్ నిధులు విడుదల చేయించారు. దేవరకద్ర నియోజకవర్గం మదనపురం మండలంలోని ఊక చెట్టు వాగుపై ఉన్న ప్రధాన రహదారి (కొత్తకోట - ఆత్మకూరు) పై నిర్మిస్తున్న వంతెన నిర్మాణ పెండింగ్ పనులకు, అప్రోచ్ వర్కుల నిమిత్తం 6 కోట్ల రూపాయల నిధులను చేయించిన ఎమ్మెల్యే జియంఆర్ మంజూరు చేయించారు . శుక్రవారం రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్ చేతుల మీదుగా దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి నిధుల విడుదల జీవో కాపీని అందుకున్నారు. ఈ సందర్భంగా సోమవారం నుండి వంతెన నిర్మాణ పనులు మొదలు పెడుతున్నట్లు ఓ ప్రకటనలో ఎమ్మెల్యే జియంఆర్ తెలిపారు. ఈ బ్రిడ్జి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే జిఎంఆర్ అధికారులు, కాంట్రాక్టర్ ను ఆదేశించారు.

# పేద బాలిక బీఎస్సీ నర్సింగ్ చేయడానికి అండగా ఉంటామని భరోసా కల్పించిన విద్యాశాఖ మాజీ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి, పి.కార్తీక్ రెడ్డిల కుటుంబం





షేక్ మతిన్‌తో విద్యాశాఖ మాజీ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి, యువ నేత పి కార్తీక్ రెడ్డి, నాయకులు ఎస్ వెంకటేశ్ తదితరులు

బుద్వేల్, అక్టోబరు 10 (నమస్తే ఉదయం) : తండ్రి మరణించడం, తల్లి మానసిక పరిస్థితి బాగాలేక ఇంట్లోనే ఉ ండటం, తనకు పని చూపించి చదువు చెప్పించిన వ్యక్తి కూడా రోడ్డు ప్రమాదంలో మరణించడంతో ఏమి చేయలేని స్థితిలో ఉన్న ఓ విద్యార్థినికి విద్యాశాఖ మాజీ మం త్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి, బీఆర్ఎస్ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి లు అండగా నిలిచారు. ఆ బాలిక చదువుకు అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఆయాన్ ఇనిస్టిట్యూట్ లో బీఎస్సీ నర్సింగ్ కోర్సు చదివేందుకు ఆర్థిక సహాయం చేస్తా మని ముందుకు వచ్చారు. ఈ వివరాలను బీఆర్ఎస్ మైలార్దేవుపల్లి డివిజన్ అధ్యక్షుడు ఎస్ వెంకటేశ్ మీడియా కు వెల్లడించారు. శివరాంపల్లి కు చెందిన షేక్ మతిన్ అనే బాలిక బాబుల్ రెడ్డి నగర్ ప్రాంతానికి చెందిన అర్ఎంపీ డాక్టర్ పోతన్న వద్ద క్లినిక్ లో పనిచేసుకుంటు ఇంటర్ వరకు చదివింది. ఆ బాలికకు తండ్రి లేకపోవడం. తల్లి మానసిక పరిస్తితి బాగాలేక పోవడంతో డాక్టర్ పోతన్న నే ఆ బాలిక కు పని కల్పించి చదువుకోవడానికి సహాయం చేసేవాడు.డాక్టర్ పోతన్న కూడా ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించాడు. ఇంటర్ వరకు చదివిన షేక్ మతిన్ చదువును కొనసాగించడానికి ఇబ్బంది పడుతుంది. బీఎస్సీ నర్సింగ్ చేయాలని కోరిక ఉన్న ఆ బాలిక కు డబ్బులు లేకపోవడంతో ఇబ్బందిగా మారింది. ఈ విషయాన్ని మాజీ కౌన్సిలర్, బీఆర్ఎస్ మైలార్దేవుపల్లి డివిజన్ అధ్యక్షుడు ఎస్ వెంకటేశ్ దృష్టికి తీసుకువచ్చారు. ఆయన విషయాన్ని విద్యాశాఖ మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి. సబితా ఇంద్రారెడ్డి, రాజేం ద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఇంచార్జీ పి.కార్తీక్ రెడ్డి ల దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన సబితా ఇంద్రారెడ్డి, కార్తీక్ రెడ్డి లు షేక్ మతిన్ కు అయాన్ ఇనిస్టిట్యూట్లో లో బీఎస్సీ నర్సింగ్ కోర్సు చదువుకోవడానికి కావాల్సిన ఆర్థిక సహాయం చేస్తామని ముందుకు వచ్చారు. నాలుగు సం వత్సరాలకు అయ్యే ఖర్చును భరిస్తామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ఉప్పల్ శ్రీను, లక్ష్మీ రాజ్, శంకర్, రామక్రిష్ణ, ముంబై రవి, శేఖర్, తిమ్మప్ప, డాక్టర్ మనుష్ రెడ్డి, ప్రసన్న, పద్మమ్మ, పుష్ప, భావన తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షునిగా సుంకర రామ్మోహన్ రావు



బుద్వేల్, అక్టోబరు 10 (నమస్తే ఉదయం) : భవన నిర్మాణ కార్మిక సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షునిగా రాజేంద్రనగర్ సర్కిల్ బుద్వేల్ శ్రీ శివసాయి కాలనీ కి చెందిన సుంకర రామ్మోహన్ రావు రెండవ సారి ఏకగ్రీవంగా ఎంపికైనారు. సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో గురువారం జరిగిన భవన నిర్మాణ కార్మిక సంఘం 4వ మహా సభలలో ఆయన ను భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షునిగా నియమిస్తు తీర్మాణం చేశారు. శుక్రవారం రాజేంద్రనగర్ సర్కిల్ కు చెందిన భవన నిర్మాణ కార్మిక సంఘం, సీఐటీయు నాయకులు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కార్మిక నాయకులు జె రుద్రకుమార్, నాగరాజు తదితరులు మాట్లాడుతూ, సుంకర రామ్మోహన్ రావు కార్మికులకు రావాల్సిన సంక్షేమ పథకాలను అం దజేయడంలో, అనేక మంది కార్మికులను సంఘానికి పరిచయం చేయడంలో నిస్వార్థంగా కృషి చేశారని కొనియాడారు. కార్మికుల హక్కుల కోసం పోరాడుతున్న సుంకర రామ్మోహన్ రావు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అదిరోహించాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నామన్నారు. సుంకర రామ్మోహన్ రావు మాట్లాడుతూ, నిరంతరం కార్మికుల హక్కుల సాధన కోసం కృషి చేస్తానన్నారు. భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర, కేంద్ర నాయకత్వాలు ఇచ్చిన పిలుపు మేరకు పనిచేయడానికి సిద్ధంగా ఉన్నానన్నారు. కార్మికశాఖ నుంచి భవన నిర్మాణ కార్మికులకు రావాల్సిన ప్రతి హక్కును సాదించుకోవడానికి రాజీలేని పోరాటాలు చేస్తామన్నారు. తనపై నమ్మకముంచి రెండవ సారి సంఘం రాష్ట్ర అధ్యక్షునిగా నియమించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేసారు.

## నేడు పీఎం ధన్ ధాన్య కృషి యోజన ప్రారంభోత్సవ వేడుక

బుద్వేల్, అక్టోబరు 10 (నమస్తే ఉదయం): ఈ నెల 11న ఉదయం 10:30 గంటలకు న్యూ ఢిల్లీలో ప్రధాన మంత్రి నరేంద్రమోడీ పీఎం ధన్ ధాన్య కృషి యోజన పథకాన్ని ప్రారంభిం చనున్న నేపథ్యంలో రాజేంద్రనగర్ లోని నేషనల్ అకాడమీ అఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ మేనేజ్మెం ట్ (నార్మ్) లో అదే సమయంలో లైవ్ స్ట్రీమింగ్ ఈవెంట్ ను వీక్షించడం జరుగుతుందని నార్మ్ డైరెక్టర్ డాక్టర్ గోపాల్ లాల్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి హాజరౌతున్నారన్నారు. పప్పు ధాన్యాల ఉ త్పత్తి ని పెంపొందించడానికి కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను, బడ్జెట్ కేటాయింపులను ఈ సందర్భంగా ప్రధాన మం త్రి నరేంద్రమోడీ వివరిస్తొన్నారు. రాబోయే రోజులలో పప్పు ధాన్యాల ఉత్పత్తులను పెంపొందిం చడానికి శాస్త్రవేత్తలు తీసుకోవల్సిన జాగ్రత్తలు. చేపట్టాల్సిన పరిశోధన ల గురించి ఈ సందర్భం గా చర్చించడం జరుగుతుందన్నారు.

### కేంద్ర ప్రభుత్వ సంస్థలలో...

రాజేంద్రనగర్ లోని నార్మ్ తో పాటు ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ రైస్ రీసెర్చ్, పీవీ నర్సిం 'హ్మారావు పశు వైద్య విశ్వవిద్యాలయంలో సైతం శనివారం ఉదయం పీఎం ధన్ ధాన్య కృషి యోజన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.

### ఐ ఐ ఎం ఆర్ లో 500 మంది రైతులతో కార్యక్రమం :

రాజేంద్రనగర్ లోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్ రీసెర్చ్ (ఐ ఐ ఎం ఆర్) లో పీ ఎం దన్ ధాన్య కృషి యోజన యోజన పథకాన్ని 500 మంది రైతులతో నిర్వహిస్తున్నట్టు ఆ సంస్థ డైరెక్టర్ డాక్టర్ తారా సత్యవతి తెలిపారు.

## కబ్జాకు గురవుతున్న ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలి




అల్వాల్ లో కబ్జాకు గురవుతున్న స్థలం వద్ద నిరసన తెలిపిన కాలనీవాసులు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( మల్కాజిగిరి నియోజకవర్గం) అక్టోబర్ 10 ( నమస్తే ఉదయం) అల్వాల్ సర్కిల్ లో కబ్జాకు గురవుతున్న ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలని కాలనీవాసులు అన్నారు. శుక్రవారం అల్వాల్ సర్కిల్ 135 వ డివిజన్ వెంకటాపురం, అశోక్ నగర్ ప్రాంతవాసులు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాలనీవాసులు మాట్లాడుతూ 135 వ డివిజన్లో సర్వే నెంబర్ 65 లోని 90 గజాల స్థలాన్ని కబ్జాదారుల నుండి కాపాడాలని కాలనీవాసులు సంబంధిత అధికారులను కోరారు. అట్టి స్థలాన్ని సామాజిక భవనం ఏర్పాటుకు తగు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డితో పాటు స్థానిక కార్పొరేటర్ సబిత అనిల్ కిషోర్ లకు సమస్యను విన్నవించినట్లు వారు తెలిపారు. స్థానిక కార్పొరేటర్ మాట్లాడుతూ ఎట్టి పరిస్థితుల్లోనూ అతి స్థలాన్ని కబ్జాకు గురి కాకుండా చూడడమే కాకుండా ప్రజలకు ఉ పయోగకరంగా మారుస్తామని ఆయన వెల్లడించారు. కాలనీవాసులు శంకర్, సురేందర్, సత్యనారాయణ, భగవాన్, నాగేశ్వరరావు, విగ్నేష్, దినేష్ తదితరులు ఉన్నారు.

## భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శిగా ఎన్ పార్వతి



బుద్వేల్, అక్టోబరు 10 (నమస్తే ఉదయం) : భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శిగా బుద్వేల్ కు చెందిన ఎన్ పార్వతి నియమితులైనారు. రాజేంద్రనగర్ సర్కిల్ భవన నిర్మాణ కార్మిక సంఘం లో చురుకుగా పనిచేసిన ఆమె పనితీరును మెచ్చి రాష్ట్ర నాయకత్వం రాష్ట్ర సహాయ కార్యదర్శిగా నియమించారు. ఈ సందర్భంగా ఎన్ పార్వతి మాట్లాడుతూ, నిరం తరం కార్మికుల హక్కుల కోసం పోరాడుతానన్నారు.

## హత్య కేసులో ఓ యువకుడు అరెస్ట్



బుద్వేల్, అక్టోబరు 10 (నమస్తే ఉదయం) : ఈ నెల 8వ తేదీన తెల్లవారు జామున రాజేం ద్రనగర్ సర్కిల్ ఫోర్ట్ వ్యూ కాలనీలో పడుకున్న చోటనే దారుణ హత్య కు గురైన యూ ట్యూబ్ రిపోర్టర్ యాసీర్ హత్య కేసులో రాజేంద్రనగర్ పోలీసులు నిందితున్ని అరెస్ట్ చేసి శు క్రవారం రిమాండ్ కు తరలించారు. వివరాలు ఈ విదంగా ఉన్నాయి. యాసీర్ నలుగురు పిల్లలు ఉన్న ఓ వివాహిత తో కలసి ఫోర్ట్ వ్యూ కాలనీలో సహ జీవనం చేస్తున్నాడు. ఆ మహిళ తో గత కొన్ని రోజులుగా గొడవ పడుతున్నాడు. ఆ విషయాన్ని ఆ మహిళ వహడీషరీఫ్ షాహిన్ నగర్ సమీపంలోని బిస్మిల్లా కాలనీ రోషన్ హెూటల్ వద్ద నివాసం ఉండే పెద్ద కొడుకు మహ్మద్ అయాన్ (21) కు చెప్పింది. దీంతో ఆయాన్ ఈ నెల 8వ తేదీన తెల్లవారు జామున ఫోర్ట్యూ కాలనీ లో పడుకుని ఉన్న యాసీర్ (28) ని కత్తులతో పొడిచి హత్య చేశాడు. కేసు నమోదు చేసుకున్న రాజేంద్రనగర్ పోలీసులు నిందితుడు అయాన్ ను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలిం చారు.



మైలార్ దేవుపల్లిలో పర్యటిస్తున్న కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి

## మైలార్ దేవుపల్లిలో కార్పొరేటర్ పర్యటన



బుద్వేల్, అక్టోబరు 10 (నమస్తే ఉదయం): మైలార్ దేవుపల్లి బస్తీ లో శుక్రవారం కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి జీహెచ్ఎంసీ, జలమండలి అధికారులు, స్థానిక నాయకులతో కలసి పర్యటిం చారు. మైలార్దేవుపల్లి లో నూతనంగా వేయనున్న సీసీ రోడ్డు ప్రాంతాన్ని పరిశీలించారు. బస్తీ లో దెబ్బతిన్న భూ గర్భ డ్రైనేజీ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, భూ గర్భ డ్రైనేజీ పనులకు మరమ్మత్తులు చేసిన తర్వాతనే సీసీ రోడ్డు వేయాలని అధికారులకు సూచించారు. బస్తీలో భూ గర్భ డ్రైనేజీ వ్యవస్థను కూడా మెరుగుపరచడం జరుగుతుందన్నారు. నూతనంగా చేపడుతున్న అభివృద్ధి పనులలో నాణ్యత ప్రమాణాలు పెంపొందించేలా అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. నిరంతరం ప్రజలకు అం దుబాటులో ఉండి పనిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ డీఈ దివ్య జ్యోతి. ఏఈ నర్సింహ్మా మూర్తి, జలమండలి కి చెందిన లోక్ నాథ్, నాయకులు దేవులపల్లి స్వామి, నోముల పవన్ యాదవ్, బుచ్చిరెడ్డి, ఎల్వే రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, మదుసూదన్ రెడ్డి, శివ, రాజు, నిఖిల్, షర్క్ ఇన్స్పెకర్లు హరీష్, భాను, జీవన్, శేఖర్, విజయ్, సుగీత తదితరులు పాల్గొన్నారు.

## పూజలు చేయడం వలన మానసిక ప్రశాంతత కలుగుతుంది



లోతుకుంట విజయ గణపతి దేవాలయంలో అన్న ప్రసాదం చేస్తున్న భక్తులు...

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( మల్కాజిగిరి నియోజకవర్గం ) అక్టోబర్ 10 ( నమస్తే ఉదయం ):- దేవుళ్లను పూజ చేయడం వలన మానసిక ప్రశాంతత కలుగుతుందని ఆలయ నిర్వాహకులు బాబు అన్నారు. శుక్రవారం అల్వాల్ అల్వాల్ సర్కిల్ పరిధి లోతుకుంట లోని విజయ గణపతి దేవాలయంలో సంకటహర చతుర్థి శుభ సందర్భంగా ఆలయ నిర్వాహకులు భక్తులకు అన్నప్రసాదాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు బాబు కన్నా, నరహరి, అశోక్, సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ట్రాస్మా నూతన కార్యవర్గ సభ్యులు

## ట్రాస్మా అధ్యక్షునిగా అవునూరి బాబురావు నియామకం

బుద్వేల్, అక్టోబరు 10 (నమస్తే ఉదయం) : రాజేంద్రనగర్ మండల ప్రైవేటు పాఠశాలల విద్యా సంస్థల సంఘం (ట్రాస్మా) అధ్యక్షునిగా అవునూరి బాబురావు నియమితులైనారు. శుక్రవారం జరిగిన ఎన్నికలలో నూతన కమిటీ ని ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా రాఘవేందర్ రెడ్డి, కోశాధికారి గా రాజు లు నియమితులైనారు. ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ, ప్రైవేటు పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిం చడానికి కృషి చేస్తామని తెలిపారు. త్వరలోనే పూర్తి కమిటీని ప్రకటిస్తామని అన్నారు. కార్యక్రమ ంలో సంఘం రాష్ట్ర కన్వీనర్ వినయ్, రంగారెడ్డి జిల్లా తాత్కాలిక అధ్యక్షుడు గుల్షనీ, కోశాధికారి మల్లెల శ్రీనివాస్ రెడ్డి, మూర్తి, అనంతలక్ష్మీ, శిరీష, నాగరాజు లు పాల్గొన్నారు.



షేక్ మతిన్ తో విద్యాశాఖ మాజీ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి, యువ నేత పి కార్తీక్ రెడ్డి, నాయకులు ఎస్ వెంకటేశ్ తదితరులు

## పేద బాలిక బీఎస్సీ నర్సింగ్ చేయడానికి అండ

### భరోసా కల్పించిన విద్యాశాఖ మాజీ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి, పి.కార్తీక్ రెడ్డిల కుటుంబం

బుద్వేల్, అక్టోబరు 10 (నమస్తే ఉదయం): తండ్రి మరణించడం, తల్లి మానసిక పరిస్థితి బాగాలేక ఇంట్లోనే ఉండటం, తనకు పని చూపించి చదువు చెప్పించిన వ్యక్తి కూడా రోడ్డు ప్రమాదంలో మరణించడంతో ఏమి చేయలేని స్థితిలో ఉన్న ఓ విద్యార్థినికి విద్యాశాఖ మాజీ మం త్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి, బీఆర్ఎస్ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి లు అండగా నిలిచారు. ఆ బాలిక చదువుకు అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఆయాన్ ఇనిస్టిట్యూట్ లో బీఎస్సీ నర్సింగ్ కోర్సు చదివేందుకు ఆర్థిక సహాయం చేస్తా మని ముందుకు వచ్చారు. ఈ వివరాలను బీఆర్ఎస్ మైలార్దేవుపల్లి డివిజన్ అధ్యక్షుడు ఎస్ వెంకటేశ్ మీడియా కు వెల్లడించారు. శివరాంపల్లి కు చెందిన షేక్ మతిన్ అనే బాలిక బాబుల్ రెడ్డి నగర్ ప్రాంతానికి చెందిన అర్ఎంపీ డాక్టర్ పోతన్న వద్ద క్లినిక్ లో పనిచేసుకుంటు ఇంటర్ వరకు చదివింది. ఆ బాలికకు తండ్రి లేకపోవడం. తల్లి మానసిక పరిస్తితి బాగాలేక పోవడంతో డాక్టర్ పోతన్న నే ఆ బాలిక కు పని కల్పించి చదువుకోవడానికి సహాయం చేసేవాడు. డాక్టర్ పోతన్న కూడా ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించాడు. ఇంటర్ వరకు చదివిన షేక్ మతిన్ చదువును కొనసాగించడానికి ఇబ్బంది పడుతుంది. బీఎస్సీ నర్సింగ్ చేయాలని కోరిక ఉన్న ఆ బాలిక కు డబ్బులు లేకపోవడంతో ఇబ్బందిగా మారింది. ఈ విషయాన్ని మాజీ కౌన్సిలర్, బీఆర్ఎస్ మైలార్దేవుపల్లి డివిజన్ అధ్యక్షుడు ఎస్ వెంకటేశ్ దృష్టికి తీసుకువచ్చారు. ఆయన విషయాన్ని విద్యాశాఖ మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి. సబితా ఇంద్రారెడ్డి, రాజేం ద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఇంచార్జీ పి.కార్తీక్ రెడ్డి ల దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన సబితా ఇంద్రారెడ్డి, కార్తీక్ రెడ్డి లు షేక్ మతిన్ కు అయాన్ ఇనిస్టిట్యూట్లో లో బీఎస్సీ నర్సింగ్ కోర్సు చదువుకోవడానికి కావాల్సిన ఆర్థిక సహాయం చేస్తామని ముందుకు వచ్చారు. నాలుగు సం వత్సరాలకు అయ్యే ఖర్చును భరిస్తామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ఉప్పల్ శ్రీను, లక్ష్మీ రాజ్, శంకర్, రామక్రిష్ణ, ముంబై రవి, శేఖర్, తిమ్మప్ప, డాక్టర్ మనుష్ రెడ్డి, ప్రసన్న, పద్మమ్మ, పుష్ప, భావన తదితరులు పాల్గొన్నారు.



## నేడు కరెంటు ఉండని ప్రాంతాలు

బుద్వేల్, అక్టోబరు 10 (నమస్తే ఉదయం) : కాటేదాన్ విద్యుత్ సెక్షన్ పరిధిలోని దుర్గానగర్ 11కేవీ ఫీడర్ పరిధిలో విద్యుత్ మరమ్మత్తుల కారణంగా ఈ నెల 11న ఉదయం 9 గంటల నుం టచి మద్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. దాని ప్రకారం దుర్గానగర్, దుర్గాహిల్స్, టీఎన్జీవోస్ కాలనీ, అయ్యప్ప టెం పుల్, మైలార్దేవుపల్లి కల్లు కంపౌండ్, శాంతినగర్, గణేశ్ నగర్, స్వప్న టాకీస్ ప్రాంతాలలో కరెంటు సరఫరా ఉండదన్నారు. కాటేదాన్ ఫీడర్ 2 పరిధిలోని విశ్వకర్మ ఇంజనీరింగ్, బ్యాటరీ కం పెనీ, బసప్ప హెూటల్ లేన్, హనుమాన్ టెంపుల్ ఏరియా, మినార్ హెూటల్ ప్రాంతాలలో సైతం ఉదయం 9 గంటల నుంచి మద్యాహ్నం 12 గంటల వరకు కరెంటు సరఫరా ఉండదన్నారు.

### గగన్ పహాడ్ పరిధిలో...

గగన్ పహాడ్ గోల్డెన్ డ్రాప్ ఫీడర్ పరిధిలో ఈ నెల 11న ఉదయం 9 గంటల నుంచి మద్యాహ్నం 12 గంటల వరకు కరెంటు సరఫరాలో అంతరాయం ఉ ంటుందన్నారు. దీని ప్రకారం అరాంఘర్ రోడ్, జి.కాటేదాన్, తమిళనాడు హెూటల్, బుద్వేల్ ఏరియా, సాతంరాయి ఇండస్ట్రీయల్ ఏరియా, జై భవానీ గల్లి, గోద్రెజ్, రాంకీ రోడ్డు ప్రాంతాలలో సైతం కరెంటు సరఫరాలో అంతరాయం ఉం టుందన్నారు.


Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.DAMODHAR REDDY. "RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733